





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శుక్రవారం 24 అక్టోబర్ 2025
పేజీలు : 10


# బీసీ బిల్లును ఆమోదిస్తారా.. రాజీనామా చేస్తారా..

బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలని లేనిపక్షంలో గవర్నర్ తన పదవికి రాజీనామా చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూలులో చేర్చాలనే డిమాండుతో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం "చలో రాజభవన్" కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున రాజ్ భవన్ ముట్టడికి బయల్దేరిన నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.

# విద్యానిధికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం విరాళం



**7 లక్షల 50 వేల రూ.ల చెక్కును కలెక్టర్ కు అందచేసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం**

**7 లక్షల 50 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సమక్షంలో కలెక్టర్ కు అందించిన టిజిఓలు**

**విద్యా నిధికి తన మొదటి నెల జీతం ఇచ్చిన ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్**

# కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్23:పత్తి కొనుగోళ్ల కు సంబంధించింది సీసీఐ కొత్తగా ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ మొబైల్ యాప్ పై గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి అధికారులు జిల్లా రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాలు, పత్తి సేకరణ తదితర అంశాలపై గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి ఆమె రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. కపాస్ కిసాన్ మొబైల్ యాప్ తో పత్తి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ఆ యాప్ గురించి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే బాధ్యత మండల స్థాయి అధికారులదే అన్నారు. ఈ నెల 24 న జిల్లాలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు కపాస్ కిసాన్ యాప్ గురించి రైతులకు తెలియ జేసి, ఆ యాప్ ఉపయోగించి పత్తి విక్రయం ఎలా చేసుకోవాలో రైతులకు క్లుప్తంగా వివరించి చెప్పాలన్నారు. అలాగే మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీఓ లు యాప్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు స్లాట్ బుకింగ్ పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధర చెల్లించి 7 పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ ఫోన్ లో కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని పత్తి విక్రయానికి స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డిజిటల్ క్రాప్ సర్వే సమయంలో రైతులు ఇచ్చిన ఫోన్ నెంబర్లు ప్రస్తుతం మారితే అప్డేట్ చేసుకునేలా ఏఈఓ లు సహకరించాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా జిల్లాలో మొత్తం 7 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సిసిఐ ఆదేశాల ప్రకారం రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా తేమ శాతంపై సంబంధిత వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో 21,21,984 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందన్నారు. పత్తి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.8110 చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. సిసిఐ, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో పత్తి కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీను, సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలామణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్

# విద్యానిధికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం విరాళం

- 7 లక్షల 50 వేల రూ.ల చెక్కును కలెక్టర్ కు అందచేసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం
- 7 లక్షల 50 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సమక్షంలో కలెక్టర్ కు అందించిన టిజిఓలు
- విద్యా నిధికి తన మొదటి నెల జీతం ఇచ్చిన ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్

**మహబూబ్ నగర్ అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో విద్యా నిధికి 27 ప్రభుత్వ శాఖల అధికారులు నుండి సేకరించిన7 లక్షల 50 వేల రూపాయల విలువైన చెక్కును మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అందజేశారు. అలాగే ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తన మొదటి నెల జీతం లక్ష రూపాయల చెక్కును కలెక్టర్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈసంవత్సరం జనవరిలో మంచి ఆలోచనతో ప్రారంభించిన మహబూబ్ నగర్ విద్యా నిధి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలువురిని ఆలోచింపజేస్తుంది అన్నారు. ఇప్పుడు రాష్ట్రం మొత్తం మన మహబూబ్ నగర్ వైపే చూస్తుందన్నారు. విద్యా నిధి వల్ల వచ్చే ప్రతి రూపాయి కూడా పేద విద్యార్థుల విద్య కోసం ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విద్యా నిధి కి వచ్చిన విరాళాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్టల్స్ లలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా డిజిటల్ లెర్నింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, మొదటగా నియోజకవర్గంలో 25 డిజిటల్ లెర్నింగ్ సెంటర్లు ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి పట్టుదల ఉంది కాబట్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, మా అందరి కృషి తోటి మూడు ఇంజనీరింగ్ కళాశాలలను మహబూబ్ నగర్ కు తీసుకు వచ్చామని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి శతశాతం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, 32 మంది విద్యా వాలంటీర్లు ను నియమించి వారి ద్వారా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ లోని మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎప్సెట్ మరియు నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం



శిక్షణ ఏర్పాటు చేశామని గత సంవత్సరం అద్భుతమైన ఫలితాలు వచ్చాయని ఆయన చెప్పారు. పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులకు పాలిటిక్నిక్ ఎంట్రెన్స్ టెస్ట్ కు శిక్షణ ఇప్పించడం జరిగిందని ఆయన తెలిపారు. భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా నిధికి విరాళాలు ఇచ్చిన టిజివో ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. టి.జి.ఓ ఉపాధ్యక్షులు రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ టి.జి.ఓ తరపున తమ వంతుగా మంచి సంకల్పం తో శాసన సభ్యులు విద్య అభివృద్ధికి ఏర్పాటు చేసిన విద్యానిధికి తమ వంతుగా 7,50,000 రూ.ల చెక్కును అంద చేసినట్లు తెలిపారు.ఇంటర్మీడియట్ విద్య నుండి లెక్చరర్లు, ప్రిన్సిపాల్ లు 2,50,000 రూపాయలు, ఇరిగేషన్ శాఖ నుండి అధికారులు 1,25,000 రూ.లు, వైద్య ఆరోగ్య శాఖ నుండి 87,000 రూ.లు, మిషన్ భగీరథ నుండి 81,000 రూ.లు, వెటర్నరీ శాఖ నుండి 50,000 రూ.లు, వ్యవసాయ శాఖ నుండి 40,000 రూ లు, సహకార శాఖ నుండి 16,000 రూ లు అందించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టి.జి. ఓ) సెంట్రల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల రామకృష్ణ గౌడ్, టి.జి. ఓ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, కార్యదర్శి వర ప్రసాద్, ట్రెజరర్ టైటస్ పాల్, ఉపాధ్యక్షులు శ్రీను గౌడ్, డా.శశి కాంత్, జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాస్, ఏ.టి.ఓ తానాజీ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, వ్యవసాయ శాఖ ఏ.డి.రామ్ పాల్, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఆ వెంచర్ పై నీలి మేఘాలు కమ్ముకున్నాయి కొనుగోలుదారులు తస్మాత్ జాగ్రత్త

**జడ్చర్ల, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి** వివాదాస్పదమైన భూమిలో ప్లాట్ల కొనుగోలుపై పెట్టుబడులు పెట్టడం పూర్తి ఇబ్బందికరమైన అంశంగా మారవచ్చని కొందరు సలహాదారులు అభిప్రాయపడుతున్నారు. జడ్చర్ల మండలం గంగాపురం గ్రామపంచాయతీ శివారులోని సర్వే నెంబర్ 601 లో ఇటీవల భూమి యజమానులు మరియు కొంతమంది వ్యక్తులు కలిసి కొత్త రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. మొత్తం 8 ఎకరాలు 17 గుంటల విస్తీర్ణం కలిగిన ఈ భూమిపై గత మూడు నెలల కిందటే కుటుంబ సభ్యుల మధ్య కోర్టు కేసు నమోదు అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. వెంచర్ అనుమతులు, జాతీయ రహదారి నుంచి సెట్ బ్యాక్, కొంత భాగం ఇనాం భూమిగా ఉన్నట్లు ఇలా పలు అంశాలలో పూర్తి వివాదాలు కొనసాగుతున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. వివాదంలో ఉన్న భూమిలో వెంచర్ అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, ప్లాట్లు విక్రయించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని స్థానికుల మధ్య ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. భూమి యజమానుల మధ్య అంతర్గత విభేదాలు, వారసత్వ హక్కుల వివాదాలు ఇంకా పరిష్కారం కాలేదని సమాచారం. అయితే, ఈ నేపథ్యంలో కూడా కొంతమంది వెంచర్ నిర్వాహకులు “అన్నీ సర్దుబాటు అవుతాయి, మీరు భయపడకండి, ప్లాట్ కొనండి” అంటూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజలు తెలియక అడ్వాన్స్ చెల్లించి ప్లాట్లు బుక్ చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని, కానీ ఒకసారి వివాదాస్పద భూమిలో పెట్టుబడి పెట్టిన తర్వాత డబ్బులు తిరిగి పొందడం కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూమి పై కోర్టు కేసు లేదా కుటుంబ వివాదం ఉన్న సందర్భాల్లో, ఫైనల్ తీర్పు వచ్చే వరకు రిజిస్ట్రేషన్ లేదా డెవలప్మెంట్ పూర్తిగా నిలిచిపోయే అవకాశం ఉంటుందని, పూర్తి అవగాహనతో సరైన నిర్ణయం తీసుకోవాలని, అవసరమైతే నిపుణుల సలహా తీసుకొని సరైన భూములపై, ప్లాట్లపై పెట్టుబడులు పెట్టాలని పలువురు అభిప్రాయపడ్డారు.

## 31న కాంట్రాక్ట్ ప్రొఫెసర్లకు ఇంటర్వ్యూలు

**మహబూబ్ నగర్ అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లు, జూనియర్ రెసిడెంట్ల నియామకం కోసం అర్హులైన అభ్యర్థులకు ఈనెల 31న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు వైద్య కళాశాల డైరెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారం ఖాళీల వివరాల కొరకు ప్రభుత్వ వైద్య కళాశాల, మహబూబ్ నగర్ వెబ్సైట్ ను సంప్రదించాలని తెలిపారు. ఇంటర్వ్యూలను డైరెక్టర్ కార్యాలయం ప్రభుత్వ వైద్య కళాశాల, ఎదిరా క్యాంపస్, తిరుమల హిల్స్, మయూరి ఎకో పార్క్ ఎదురుగా మహబూబ్ నగర్ లో ఉంటుందని తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థులు స్కాలర్షిప్ లకు దరఖాస్తు చేసుకోండి

- జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం

**మహబూబ్ నగర్ అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** దివ్యాంగ విద్యార్థులు స్కాలర్షిప్ల కోసం ఈనెల 31 వరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. డైరెక్టర్, సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ, దివ్యాంగుల సాధికారత విభాగం దివ్యాంగుల విద్యార్థులకు సంవత్సరానికి జాతీయ స్కాలర్ షిప్ పోర్టల్ ద్వార స్కాలర్షిప్ అందించబడుతునాయని తెలిపారు. ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్లు 9, 10 తరగతులకు వారికి ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్లు పోస్ట్-మెట్రిక్ స్కాలర్షిప్లు ఇంటర్ మీడియట్ నుండి పోస్ట్-గ్రాడ్యుయేషన్ వారికి పోస్ట్-మెట్రిక్ స్కాలర్షిప్లు టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ కోసం టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్షిప్లు, వీటితో పాటు రీడర్స్ ఛార్జీలు, ట్రాన్స్ పోర్ట్ అలవెన్సులు, ఎస్కార్ట్ అలవెన్సులు, బుక్స్ అలవెన్సులు ఇవ్వబడుతాయని తెలిపారు. దివ్యాంగుల సాధికారత విభాగం జాతీయ స్కాలర్షిప్ పోర్టల్లో విద్యార్థులు స్కాలర్షిప్ల కోసం వెబ్సైట్ పోర్టల్లో రిజిస్ట్రేషన్, దరఖాస్తులు ఈనెల 31వరకు చేసుకోవాలని సూచించారు. దివ్యంగ విద్యార్థులు ఈ అవకాశాని సద్వి వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కోరారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

డీఎస్పీ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి, అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి ) :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమైన పాత్ర పోషిస్తాయని కల్వకుర్తి డీఎస్పీ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామంలో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీ ఐ నాగార్జున లు ప్రారంభించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రజల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో, ముఖ్య కూడలల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్కసీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ ఐ మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ బాలస్వామి, నాయకులు హరీష్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లును ఆమోదిస్తారా.. రాజీనామా చేస్తారా..


- బీసీలు ఎదగడం ఇష్టం లేదా..?
- బీసీల రాజ్యాధికారానికి రాజ్ భవన్ అడ్డు..!
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలని లేనిపక్షంలో గవర్నర్ తన పదవికి రాజీనామా చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూలులో చేర్చాలనే డిమాండుతో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం "చలో రాజభవన్" కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున రాజ్ భవన్ ముట్టడికి బయల్దేరిన నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42% బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌ను గవర్నర్ తన వద్దనే ఉంచుకుని సంతకం చేయకుండా ఆలస్యం చేస్తున్నారని, గవర్నర్ కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్‌లా వ్యవహరిస్తూ బీసీల హక్కులను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం" అని ఆరోపించారు. బీజేపీ ఎంపీలు కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం లేదని, బీసీల సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని గవర్నర్ నిలువరించడం దురదృష్టకరమని, ఇది బీసీలను రాజకీయంగా వెనక్కి నెట్టే కుట్ర అని మండిపడ్డారు. గవర్నర్ వెంటనే ఆర్డినెన్స్‌పై సంతకం చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ధర్నా అనంతరం నాయకులు గవర్నర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు జి. కిరణ్ కుమార్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలరాజు గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జి గణేష్, నాయకులు అయిలి వెంకన్న, దుర్గయ్య గౌడ్, సింగం నగేష్, బైరు శేఖర్, వివి గౌడ్, గోటూరి రవీందర్, గూడూషా, అంజన్న యాదవ్, దేవర శివ, ధర్మేంద్ర సాగర్, రాఘవేందర్ గౌడ్, రామన్ గౌడ్, యశ్వంత్, రమేష్, నాగరాజు, రవి నాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ ఖిల్లా ఘన్పూర్ మండల రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ 2025-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిర్దేశించిన మిల్లులకు తరలించాలని చెప్పారు. గన్నీ బ్యాగులు సరిపడనన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లై డి ఎం జగన్, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలోని అన్ని గ్రామాలలో అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు నిర్వహించనున్న ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లో పశువులకు టీకాలు వేయించి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం మహమ్మదా బాద్ మండలం లింగాయపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. పశువులకు వేసే టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పశు సంవర్ధక శాఖ ద్వారా అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నిరోధక ఉచిత టీకాలు వేసేందుకు 52 టీమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు వేయించాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరు చేశారు. ఇండ్ల నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల. అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి )** నియోజకవర్గంలోని అర్హులందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతాయని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం చిన్నచింతకుంట, మండలానికి చెందిన లబ్ధిదారులకు దమగ్నపూర్ గ్రామంలో, భూత్పూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని, గత ప్రభుత్వం ఎవ్వరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కండ్లల్లో ఆనందాన్ని చూస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ధాన్యం నిల్వ వ్యవస్థ పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలి:

జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ధాన్యం నిల్వ వ్యవస్థ పక్కాగా నిర్వహించి, ధాన్యం ఎల్లప్పుడూ మంచి నాణ్యతతో ఉండేలా పర్యవేక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం ఇటిక్యాల మండలంలోని స్టేట్ వేర్‌హౌస్ కార్పొరేషన్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలోని బఫర్ గోదామును జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ధాన్యం గోదామును పరిశీలించి,ధాన్యం నిల్వ వ్యవస్థ పక్కాగా,పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. గోదాంలో నిల్వ ధాన్యం నాణ్యతను క్వాలిటీ మిషన్ ద్వారా జాగ్రత్తగా పరిశీలించి,నాణ్యత కలిగిన ధాన్యాన్ని మాత్రమే నిల్వ చేయాలన్నారు.మాగ్నిఫైయింగ్ గ్లాస్ ఉపయోగించి ధాన్యంలో రంగు మార్పు ఉన్నవి గుర్తించి,వాటిని నిల్వ చేయకూడదని తెలిపారు.తేమశాతంను తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. ఓపిఎంఎస్ (ఆన్లైన్ ప్యాడీ మానేజ్మెంట్ సిస్టం ) లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు .గోదాం నిల్వ విధానం కూడా అన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని అన్నారు.జిల్లాలో దాదాపు 40 వేల టన్నుల ధాన్యం గోదాములో నిలువలుగా ఉన్నందున,ఇతర జిల్లాలకు తరలించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడుతూ,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, టెక్నికల్ ఆఫీసర్ సుబ్బన్న,గోదాము మేనేజర్ నాగరాజు, సంబంధిత అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆవుకు ప్రాణం పోసిన వెటర్నరీ సిబ్బంది

ఆవులను నిర్లక్ష్యం చేస్తే యజమానులపై ఫిర్యాదు చేస్తాం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 23 అక్టోబర్ (ప్రజా జ్యోతి)** ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆవుకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గోరక్ష సభ్యులు వెటర్నరీ సిబ్బంది సహకారంతో ప్రాణం పోశారు. జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ సమీపంలో ఓ ఆవు బిడ్డకు జన్మనిచ్చింది. ఇదే సమయంలో కడుపులో నుంచి గర్భసంచి కిందపడిపోయి ప్రాణాపాస్థితిలో కొట్టుమిట్టాడుతూ కనిపించింది. గమనించిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గోరక్ష సభ్యులు నారాయణపేట వెటర్నరీ అధికారులకు సమాచారం చేరవేశారు. వెంటనే సంచార పశు వైద్య వాహనం వెటర్నరీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సుమారు రెండు గంటల పాటు చికిత్సలు చేశారు. కడుపులో నుంచి బయటపడిన ఆవు గర్భసంచిని తిరిగి కడుపులోకి చేర్చారు. అక్కడనే సెలైన్ పెట్టి ఆవుకి ప్రాణం పోశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ ఎవరైనా ఆవులను యజమానులు రోడ్లపై వదిలేస్తే అట్టి ఆవులను విశ్వహిందూ పరిషత్ స్వాధీనం చేసుకొని ఆవుల యజమానులపై



ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆవులు ప్రాణాపాయస్థితికి చేరినప్పటికీ స్పందించకపోతే ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. కాగ ఆవుకు ప్రాణం పోసిన వెటర్నరీ సిబ్బంది చంద్రశేఖర్, ఉమేష్, శివ, భీమ్ రెడ్డి లను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు. కన్న శివకుమార్, డాక్టర్ మదన్మోహన్ రెడ్డి, వడ్ల శ్రావణ్, మిస్కిన్ సందీప్, మిర్చి వెంకటయ్య, నరేష్, సతీష్ అనిల్, చక్రి, శివ, అరవింద్, నగేష్, తిరుపతి, నాని, మద్దూరు సవీన్, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**కల్వకుర్తి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అన్నది అటెండెన్స్ రిజిస్టర్ ద్వారా పరిశీలించారు. ఆసుపత్రికి రోజువారీగా ఎంతమంది పేషెంట్లు వస్తున్నారో, వారు ఏ రకమైన వ్యాధులతో వస్తున్నారో కూడా తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అనే అంశంపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి సందర్శన సందర్భంగా రోగులతో మమేకమయ్యారు. వారిని వ్యక్తిగతంగా పలకరించి, ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులకు సరైన వసతులు, పరిశుభ్రత, వైద్యులు మరియు సిబ్బంది సహకారం తగిన విధంగా అందుతున్నాయా లేదా అని విచారించారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, వాటిని వివరంగా విన్నారు. ఆసుపత్రిలో చికిత్స, మందులు, పరీక్షలు వంటి సదుపాయాలు సమృద్ధిగా అందుతున్నాయా అన్నది ప్రత్యక్షంగా రోగుల నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నదని తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు అవసరమైన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు.వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు కు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్23:**నవంబర్ నెలాఖరు నాటికి చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులను గురువారం ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి పరిశీలించారు. డోర్స్, లైటింగ్, టాయిలెట్ బ్లాక్, సెంటర్ చుట్టూ ప్రహరీ పనులను చూసి మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సెంటర్ నమూనా మ్యాప్



ను చూశారు. నవంబర్ నెల చివరి వరకు నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. టెస్కో ఓ ఎస్ డీ హైదరాబాద్ రతన్ కుమార్,, మహబూబ్ నగర్ చేనేత జౌళి శాఖ ఏడి తో సెంటర్ పురోగతి పై చర్చించారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే నెలాఖరునాటికి భవన నిర్మాణ పనులు పూర్తి కావాలని ఆమె తేల్చి చెప్పారు. కార్యక్రమంలో టి జి ఎం ఎస్ ఐ డి సి ఈఈ రవీందర్,ఏ ఈ సాయి మురారి, నారాయణ పేట చేనేత జౌళి శాఖ ఏడి బాబు, ఆర్కిటెక్చర్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇంచార్జ్ ఎస్సైగా కృష్ణ చైతన్య



నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 23 అక్టోబర్ (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారు ఆదేశాల మేరకు నారాయణపేట టౌన్ ట్రాఫిక్ ఇంచార్జిగా రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణ చైతన్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా కేంద్రంలో వాహన రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం ఈ నియామకం చేపట్టినట్లు ఎస్పీ గారు తెలిపారు. టౌన్ లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్ఐ కి సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలులో ఉండేలా, ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కృషి చేయాలని ట్రాఫిక్ ఎస్సైకి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ౹ "జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని మరియు ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించేలా పోలీసులు కృషి చేయాలి" అని అందుకు ప్రజలు సహకరించాలని ఎస్పీ గారు తెలిపారు.

## ఒక్కొక్క కార్యకర్త ఒక కెసిఆర్ లాగా ముందుకొస్తున్నారు

- ఎన్నికల నియమావళికి అనుగుణంగా పనిచేస్తున్నాం
- అక్రమ కేసులకు భయపడం
- మాగంటి గోపీనాథ్ సేవయే మా గెలుపుకు నాంది
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** మాగంటి గోపీనాథ్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పని చేశారని ఆయన చేసిన సేవలు మా గెలుపుకు నాంది అవుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాగంగా గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తరపున మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వనపర్తి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి మాట్లాడుతూ రహ్మత్ నగర్ డివిజన్లో ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని కెసిఆర్ పాలనలో బస్తీలు అభివృద్ధి చెందాయని కాంగ్రెస్ పార్టీ చేసిన హెూల్ సేల్ మోసాన్ని ప్రజలు జీర్ణించుకోలేపోతున్నారని ఆగ్రహంగా ఉన్నారని ఈ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోర్ల భీమయ్య, విజయ్ కుమార్, మాజీ వైస్ ఎంపిపి మధుసూదన్ రెడ్డి, మాణిక్యం, ధర్మా నాయక్, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పాతపల్లి గోవిందు, చిట్టిరాజుల నరసింహ, లోకేష్, అరుణ్, రాకేష్, సుజాత, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** గండిడ్ మండలం వెన్నచేడ్ గ్రామం లో తెలంగాణ మాడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. మోడల్ పాఠశాలలో ఆస్ట్రో ల్యాబ్ ను పరిశీలించారు ఉపాధ్యాయులతో ల్యాబ్ లో ఉన్న టెలీస్కోప్ మరియు పలు రకాల ప్రయోగాలు, గురించి ఏ విధంగా ఈ లాబ్ ను ఉయోగించవచ్చు అన్ని విషయాలు ఉపాధ్యాయుల ను అడిగి తెలుసుకున్నారు. ఆస్ట్రో ల్యాబ్ ద్వారా శాస్త్ర సాంకేతిక ప్రయోగాల గురించి అవగాహన కల్పించి వాటి గురించి పూర్తిగా విద్యార్థులు తెలుసుకొనే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అక్కడినుండి హెల్త్ కేర్ ల్యాబ్ మరియు ఐ టి ఆర్ సి ల్యాబ్ ను పరిశీలించింది. విద్యార్థులకు ల్యాబ్ లో అందుతున్న సదుపాయాల గురించి కోర్సు అయిపోయిన తర్వాత వారి సర్టిఫికెట్ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడనుండి మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి భోజనం ఎలా ఉంది? భోజనం మంచిగానే ఉందా ఈరోజు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ త్రాగు నీరు సరిపడ రావడం లేదని కలెక్టర్ కు వివరించారు. మోడల్ పాఠశాల నుండి హాస్టల్ వరకు మిషన్ భగీరథ పైపులైన్ పొడిగించాలని మిషన్ భగీరథ ఎస్. ఈ కి సూచించారు. రంగారెడ్డి పల్లి వద్ద మిషన్ భగీరథ పైపులు డ్యామేజ్ కావడం తో 8



గ్రామాలకు 20 రోజులుగా త్రాగు నీరు సరఫరాలో ఇబ్బంది ఎదురవుతుందని గ్రామస్తులు తెలుపగా వారం రోజుల్లో సమస్య పరిష్కరించాలని సంబంధిత ఎస్.ఈ చల్మా రెడ్డి ని ఆదేశించారు. అనంతరం క్రీడా స్థలాన్ని పరిశీలించి క్రీడలు ఆడేందుకు అనువుగా క్రీడా స్థలాన్ని ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో క్రీడా స్థలాన్ని చదును చేయించడానికి, గ్రామం నుండి మోడల్ స్కూల్ వరకు సిసి రోడ్డును ఏర్పాటు చేయడానికి డి.ఆర్.డి.ఓ తో మాట్లాడి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ మల్లికార్జున్, ఇంచార్జి ఎం పి.డి.ఓ హరిశ్చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ

భూమి రికార్డులు ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండాలి



**కల్వకుర్తి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** భూ భారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఆయన భూభారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై, కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రతి మండలంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య, వాటి పరిష్కార స్థితి, కారణాలు, మరియు అధికారులు తీసుకున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయ పరిధిలో వెల్దండ,ఊర్కోండ, కల్వకుర్తి మండలాల పరిధిలో మండలాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వివరాలను ఆర్డిఓ జనార్దన్ రెడ్డి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు, దేవాదాయ భూముల వివరాల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆఫీసు రికార్డులను పరిశీలిస్తూ, భూములకు సంబంధించిన డిజిటల్ రికార్డుల్లో లోపాలు లేకుండా ఉండాలని, భూస్వాముల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు, మరియు వివాదాస్పద భూముల రికార్డులు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని, ఏదైనా గందరగోళం లేదా అస్పష్టత ఉంటే వెంటనే దానిని సరిచేయాలని సూచించారు. ఆయన రెవెన్యూ సిబ్బంది, ఆర్డీవో, తహసీల్దార్లు, విఆర్వోలు అందరూ భూభారతి చట్టంలోని ప్రతీ మాడ్యూల్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు లేదా పౌరులు సమర్పించిన భూమి సంబంధిత దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. సాదాబైనమా (పట్టాదారుల హక్కుల నిర్ధారణ), పీ.ఓ.టీ (%ూతీశీశీట శీట ూఱశ్రీవ%) వంటి దరఖాస్తుల పరిశీలనను ప్రాధాన్యంగా తీసుకోవాలని, వాటిపై సమయానికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం ప్రజల భూమి సమస్యలను వేగంగా, న్యాయంగా పరిష్కరించడం అని గుర్తు చేశారు. ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి భూమి సంబంధిత అర్జీలు స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని అమలు చేస్తోందని చెప్పారు. అధికార వ్యవస్థలో పారదర్శకత పెరిగిందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని అన్ని పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, రైతులకు న్యాయం చేయడం తమ ప్రధాన బాధ్యతగా భావించాలన్నారు. భూమి వివాదాలు లేకుండా జిల్లా రికార్డులు సక్రమంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు.

# పదవులు లేకున్నా నేనున్నాను మీకు అంటూ కార్యకర్తకు గుండె ఆపరేషన్.

తననే నమ్ముకున్న కార్యకర్తకు అండగా నిలబడిన, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు.



**కొల్లాపూర్ అక్టోబర్ 23 ప్రజా జ్యోతి.** పదవులు ఉన్న లేకున్నా మానవతా దృక్పథంతో నమ్ముకున్న కార్యకర్తకు గుండె ఆపరేషన్ చేయించిన మహెూన్నత వ్యక్తి చింతలపల్లి జగదీశ్వర్ రావు.కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన మైనారిటీ జనరల్ సెక్రటరీ, మహ్మద్ ఖాదర్ పాషా.కి కొన్ని రోజుల క్రితం గుండె పోటు రావడంతో హైదరాబాద్ సిటీ న్యూరో హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ చేయించి. మళ్లీ ఆయనను చూడడానికి హాస్పిటల్ కీ వెళ్లి మహ్మద్ ఖాదర్ పాషా ని పరామర్శించి,వారి యోగ క్షేమాలను తెలుసుకొని మనోధైర్యాని కలగజేసిన నాయకుడు జగదీశ్వరరావు. కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీనీ కొనుపుస్తాయే కొల్లాపూర్ అనే కాంగ్రెస్ పార్టీ. గ్రామ గ్రామాలు తిరిగి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కొల్లాపూర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి అన్న సంకల్పంతో మన ఊరు మన పోరు బహిరంగ సభతో పిలుపునిచ్చి, రాష్ట్రమంతటా కాంగ్రెస్ పార్టీని ఒక్కసారి ఉలిక్కి పడేలా లేపిన నాయకుడు చింతలపల్లి జగదీశ్వరరావు. ఆయనకు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లేకపోవడం కొల్లాపూర్ స్థానిక ప్రజలకు చాలా బాధాకరంగా ఉందని కార్యకర్తల అభిప్రాయాలు తెలియపరిచారు. అదేవిధంగా భారత్ జోడోయాత్ర రాహుల్ గాంధీ, తెలంగాణ బార్డర్లో అడుగుపెడుతుంటే 1000 వెహికల్ తీసుకువెళ్లి వేల మంది కార్యకర్తలతో తెలంగాణలోకి ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన ప్రథమ నాయకుడు నల్లమల్ల వారసుడు చింతలపల్లి జగదీశ్వరరావు. 2022 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ స్థితుల వ్యవస్థలో ఉన్న కాంగ్రెస్ పార్టీని రూపు రేఖలుగా మార్చి. దేశానికే కీర్తి ప్రతిష్టలు తెచ్చిన, నాయకుడు చింతలపల్లి జగదీశ్వరరావు. కొల్లాపూర్ లో బహిరంగ సభ మన ఊరు మన పోరు ఆ కార్యక్రమంతోనే భారతదేశంలోనే కాంగ్రెస్ పార్టీ బతికి ఉందని నిరూపించిన ప్రథమ నాయకుడు చింతలపల్లి జగదీశ్వర్ రావు. అలాంటి నాయకునికి పార్టీలో గుర్తింపు లేకపోవడం చాలా బాధాకరమని జిల్లా నియోజకవర్గ కార్యకర్తలు ఆవేదనలు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్లో మన ఊరు మన ఊరు బహిరంగ సభకు ఇంచుమించు ఖర్చు 100 కోట్లు. మరియు భారత్ జూడో యాత్రకు ఇంచుమించు 100 కోట్లు. 200 కోట్లు కాంగ్రెస్ పార్టీకి ఖర్చుపెట్టిన నాయకుడికి కనీసం పార్టీలో గుర్తింపు లేకపోవడం చాలా బాధాకరమని స్థానిక కార్యకర్తలు ప్రజలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఆ నాయకునికి పదవులు ఉన్నా లేకపోయినా సమాజంలో ఆపద ఉంది అని తెలిసిన క్షణంలోనే బాధితుల ఇంటి దగ్గర తక్షణమే వాలిపోతారు. వారి బాధలు తెలుసుకొని పరిష్కరిస్తారు, ఇది కదా అసలైన నాయకుడి లక్షణం బాధ్యత ఆయనది కదా మానవత్వం చరిత్ర, ఇది కావలసింది ప్రజలకు ఇలాంటి నాయకుడునీ కాంగ్రెస్ పార్టీ గుర్తించుకో లేకపోవడం పార్టీకే నష్టం. ఇలాంటి నాయకుని గుర్తించినప్పుడే నియోజకవర్గంలో గ్రామాలలో డెవలప్మెంట్లు అభివృద్ధిలు కనపడతాయి వినబడతాయి. ఆయన గ్రామాలలో బడులు గుడులు చందాలు నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో సహాయం చేసిన నాయకుడు ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న నాయకుడు అని ప్రజలు వివరిస్తున్నారు.

# వరి కొనుగోలు నాణ్యత ప్రమాణాలపై శిక్షణా కార్యక్రమం

-దగడపల్లి రైతు వేదికలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి







**చిన్నంబావి, మండల అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి రైతు వేదికలో గురువారం వ్యవసాయ శాఖ అధికారి సాయి రెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం వరి కొనుగోలు శిక్షణ తరగతుల కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తెచ్చిన వరి ధాన్యం తేమ శాతం వివరాలను రిజిస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలని, ఖరీఫ్ 2025-26 సీజన్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ పంట సీజన్లో వరి కొనుగోలు ప్రక్రియ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగాలన్న ఉద్దేశంతో వ్యవసాయ రెవెన్యూ శాఖల యంత్రాంగం ముందస్తు ఏర్పాటు చేస్తుందని అన్నారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రెవిన్యూ వ్యవసాయ అధికారులకు ఆదేశించారు గురువారం దగడపల్లి రైతు. వేదికలో నిర్వహించిన మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు రైతులు కేంద్రాలకు వచ్చేటప్పుడు తడవుగా ఉండే పరిస్థితుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా టార్పాలిన్ షీట్లు. నీడ కోసం షెడ్లు. త్రాగునీటి సౌకర్యం. గన్నీ బ్యాగులు వంటి అన్ని అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండాలి. అని సూచించారు. వరి కేంద్రములో కాంటా అయిన వెంటనే మిల్లులకు తరలించాలన్నదే ప్రభుత్వం ఉద్దేశం అని తెలిపారు అలాగే సన్న మరియు దొడ్డు రకాల వరి ధాన్యాన్ని గుర్తించడంలో సిబ్బందికి సమీప్తమైన అవగాహన అవసరమని చెప్పారు ధాన్యం కొలత. గ్రేడింగ్. మిల్లు తరలింపు తదితర అంశాలలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు రైతుల నుంచి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తేనే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు సాయి రెడ్డి తహశీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో రామస్వామి, పిఏసిఎస్,సీఈవో నాగరాజు, కొనుగోలు కేంద్రాలు ఇన్చార్జిలు మురళి రైతులు సమైక్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# వరిధాన్యం సేకరణ పకడ్బందీగా నిర్వహించాలి



:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





**గద్వాల అక్టోబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లాలో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులు తమ పొలాల వద్దే ధాన్యాన్ని సరిగ్గా ఆరబెట్టుకుని కేంద్రాలకు తీసుకువచ్చేలా సంబంధిత వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలి అన్నారు.ఈ విషయంలో ఏఈఓ లదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు.ఆయా కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు,తూకం యంత్రాలు,ప్యాడీ క్లీనర్స్,తేమ నిర్ధారణ యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లు అన్ని శనివారం వరకు పూర్తి చేసుకోవాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వరి ధాన్యం సేకరణ జరగాలని సూచించారు.ఆయా మండలాల్లో రైతుల నుండి కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం తీసుకువచ్చే అవకాశం ఉందో పూర్తి వివరాలు ప్రణాళిక అబద్ధంగా సిద్ధం చేసుకోవాలన్నారు. సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు లారీల ద్వారా తరలించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిలువ ఉంచేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గత సీజన్లో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ,ఈసారి ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకొని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ,నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు,జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల,జిల్లా ఇన్చార్జి వ్యవసాయాధికారి జగ్గు నాయక్, కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ,డిఆర్డిఏ ఏపీడీ శ్రీనివాసులు,ఎంపీఓ రాములు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే తో ఆత్మ రక్షణ:

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్23:** మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు నిన్న జడ్చర్ల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులు సీనియర్ ఫైటింగ్ విభాగంలో రాకేష్ గోల్డ్ మెడల్ ఆరాధ్య గోల్డ్ మెడల్,జూనియర్ విభాగంలో అభినందన్ గోల్డ్ మెడల్ అభిరామ్ గోల్డ్ మెడల్ సీనియర్ కటాస్ లో శివ శంకర్ గోల్డ్ మెడల్ భావేష్ నాయుడు గోల్డ్ మెడల్ రిత్విక్ గోల్డ్ మెడల్. అఖిల్ గోల్డ్ మెడల్.జూనియర్ కాటాస్ లో శివ శంకర్ గోల్డ్ మెడల్ బృంద నాయుడు గోల్డ్ మెడల్. అమూల్య గోల్డ్ మెడల్ సమీక్ష గోల్డ్ మెడల్ సాధించారు.వీరికి గురువారం రోజు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ లు. ప్రశంస పత్రాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ తో విద్యార్థులకు ఆత్మ రక్షణ కలిగిస్తుందని మరియు ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి, యువత మానసికంగా శారీరకంగా బలంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎస్పీ తెలిపారు.అలాగే విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ సమానంగా రాణించాలన్నారు క్రీడలు మనసుకు ప్రశాంతతను క్రమశిక్షణను అందిస్తాయని ఎస్పీ తెలిపారు .విద్యార్థులకు కరాటే నేర్పిన కరాటే మాస్టర్ అశోక్ ను అనురాధ మాస్టర్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యండి.రియాజ్ హుల్ హక్, పిసి బాలరాజు విద్యార్థుల పేరెంట్స్ అశోక్ జ్యోతి రఘు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినది.

అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న బీసీల చట్టం ఎక్కడ.

బిసి చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్.





**కొల్లాపూర్ అక్టోబర్ 23 ప్రజాజ్యోతి.** తెలంగాణ రాష్ట్రంలో 2023వ సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని వెనుకబడిన కులాల బీసీ ప్రజలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తాము అని చెప్పారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టారు. కాని కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తోంది కాని ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చలేదు మళ్ళీ బీసీ ప్రజలను మోసం చేసినాడు. తెలంగాణ రాష్ట్రం లోని వెనుకబడిన కులాల బీసీ ప్రజలు మేల్కొవాలి జనాభా దామాషా ప్రకారం మండల్ కమిషన్ ప్రకారంగా 40 సిఫార్సుల మండల్ కమిషన్ ను భారత పార్లమెంట్ లో పూర్తి స్థాయిలో ఆమోదం పొందే విధంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజలందరూ ఏకమై ఉధృతంగా రాష్ట్రమంతటా ఉద్యమాలు చేయాలని రాష్ట్ర ప్రజలు అందరిని కోరుచున్నాను.

# విద్యాశాఖతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్23:** నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గురువారం విద్యాశాఖతో సమీక్షా సమావేశం నిర్వహించారు .సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్, జిల్లా విద్యా అధికారి గోవిందరాజు పాల్గొన్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం మరియు పాఠశాలల్లో సక్రమమైన శిక్షణా వాతావరణం ఏర్పరచడం లక్ష్యంగా సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా నవంబర్ 14న జిల్లా స్థాయి స్పెల్ బీ మరియు క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాల స్థాయి మరియు మండల స్థాయి పోటీలు పూర్తి చేసిన అనంతరం ఉత్తమ విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయాలని ఆమె సూచించారు.కేడీప పరిధిలోని 19 పైలట్ పాఠశాలలు, జిల్లాలోని 16 పీఎం శ్రీ పాఠశాలల్లో ఫైనాన్షియల్ లిటరసీ (ఆర్థిక సాక్షరత) కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆదా, ఖర్చు నియంత్రణ, బ్యాంకింగ్ మరియు డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యతను అర్థం చేసుకునేలా అవగాహన కల్పించబడుతుందన్నారు. విద్యాశాఖ చేపడుతున్న అన్ని కార్యక్రమాలను ఒకే వేదికపై సమన్వయపరచుతూ “చదువుల పండగ” పేరుతో సమగ్ర విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందులో స్పెల్ బీ, క్విజ్ పోటీలు, రీడింగ్ క్యాంపెయిన్,ఆస్ట్రానమీ క్లబ్‌లు, ఎస్సెస్సీ కార్యాచరణ ప్రణాళిక వంటి పలు కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, నేర్చుకునే తపన మరింత పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో పఠన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నవంబర్ 1 నుండి అన్ని పాఠశాలల్లో రీడింగ్ క్యాంపెయిన్ ప్రారంభించనున్నారుని, ఓరల్ రీడింగ్ ఫ్లూయెన్సీ పై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులు ప్రతిరోజూ చదివే అలవాటు ఏర్పరచుకోవాలన్నారు. కెజీబీవీలు, టీజీఎంఎస్ పాఠశాలలు మరియు హాస్టళ్లలో ఆస్ట్రానమీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విద్యార్థులు ఖగోళ విజ్ఞానంపై ఆసక్తి కనబరచి, పరిశీలనా దృష్టితో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం లైఫ్ స్కిల్స్, ఆరోగ్య అవగాహన, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పఠనోత్సాహం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. మండల విద్యా అధికారులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి, ప్రతి కార్యక్రమం పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

# కోస్గి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ:

డాక్టర్ వినీత్ ఐపీఎస్




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి** అక్టోబర్23: నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ ను గురువారం రోజు సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఈ సందర్భంగా ఎస్పీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా కోస్గి పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డులను, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్కు ఎలాంటి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని రిసెప్షన్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుకు రిసిప్ట్ తప్పకుండా ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఇన్వెస్టిగేషన్ చేసి బాధితుల సమస్య పరిష్కరించాలని తెలిపారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను ఎస్పీ స్టేషన్ సీఐ సైదులు, ఎస్సై బాలరాజులను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా క్లోజ్ చేయాలని పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ... పోలీసులు నిర్వహిస్తున్న విధులు, ఎవరెవరు ఏం డ్యూటీలు చేస్తున్నారు, ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ఎవరికైనా ఏమైనా సమస్య ఉంటే తెలపాలని సూచించారు. అలాగే స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో బ్లూకోల్ట్స్ సిబ్బంది ప్రతిరోజు తనిఖీ నిర్వహించాలని, పోలీసుల పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే విధులు, డయల్ 100 కాల్స్ వస్తే ఎంత సమయంలో చేరుకుంటారు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ స్టేషన్ పరిధిలో తప్పనిసరిగా రౌడీ షీటర్ల ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.

# స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన సడలింపు అభినందనీయం

**30 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు**

**కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడు గుడిసె మహేష్**

**ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గుడిసె మహేష్**



**పెబ్బేరు అక్టోబర్ 23( ప్రజా జ్యోతి ):**స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించే నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం సడలించడంపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గుడిసె మహేష్ సంతోషం వ్యక్తం చేశారు. మంత్రివర్గం ఈ నిబంధనపై పునరాలోచన చేసి, సడలించాలని నిర్ణయించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన మీడియాకు తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం తరఫున ప్రకటించడం గుడిసే మహేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చాలామంది ఈ నిబంధన కారణంగా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హత కోల్పోయారని, ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో సముచితమైన న్యాయమని ఆయన పేర్కొన్నారు. ?ఈ నిర్ణయం తీసుకున్నందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడు మేఘారెడ్డికి అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ?రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో, ఈ గరిష్ఠ నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయని, దీనిపై కేబినెట్ సూచనప్రాయంగా అంగీకరించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది ఈ సడలింపు ద్వారా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులుగా నిలుస్తారని,ఇది వారికి భారీ ఊరట అని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర రావు.



**కొల్లాపూర్ అక్టోబర్ 23 ప్రజాజ్యోతి.** జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల యందు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో. భాగంగా నేడు పరిసరాల్ల పరిశుభ్రత అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర రావు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత మొదలగు విషయాలపై అవగాహన కల్పిస్తూ ఆరోగ్యమే మహా భాగ్యం అనే నానుడిని తెలియజేస్తూ. ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించడానికి ఉపయోగపడుతుంది కాబట్టి మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవిస్తూ అనుకునే లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం శోభారాణి ఉపాధ్యాయులు మోహన్ రాజు కృష్ణ అర్జున్ గౌడ్ అలవాల సతీష్ భాస్కర్ నరేందర్ రెడ్డి బాలయ్య అబిద లి మొదలగువారు పాల్గొన్నారు. స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం అక్టోబర్ 17 నుండి 31 వరకు ప్రతిరోజు ఒక్కొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది కాబట్టి విద్యార్థులకు అమూల్యమైనటువంటి సలహాలు సూచనలు తెలియజేసినందుకు కమిషనర్ని శాలువతో స్కూల్ యాజమాన్యం సన్మానించినది.

# బాధ్యతారహితంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై ఎమ్మెల్యే ఆగ్రహం

పిల్లల భవిష్యత్తు పట్ల ఉపాధ్యాయులుబాధ్యతగా వ్యవహరించాలి

స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్



**కల్వకుర్తి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** పిల్లల భవిష్యత్తు పట్ల ఉపాధ్యాయులుబాధ్యతగా వ్యవహరించాలి,విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వంటశాల, నిల్వ గదులు తదితర విభాగాలను పరిశీలించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చూపిన ఎవరినీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులు చదువుతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో ముందుకు సాగేందుకు విద్యే మూలం అని సూచించారు. కలెక్టర్ ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించి, విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం అని ఆరా తీశారు. ఆహార పదార్థాల నిల్వలు, పరిశుభ్రత, వంట సామాగ్రి పరిస్థితి వంటి అంశాలను పూర్తిగా తనిఖీ చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి , కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు గౌరవం తెచ్చిపెట్టాలని సూచించారు. పదో తరగతి ఫలితాల్లో పాఠశాల 100% ఉత్తీర్ణత సాధిస్తే లక్ష రూపాయల చొప్పున బహుమతి అందజేస్తానని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థులకు సూచించారు. సమస్యలను అధిగమించి విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపుకు అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు కల్పించి మెరుగైన విద్యానం దించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్తు పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలి, ప్రభుత్వం నుండి సరిపడా రేషన్ సరఫరా జరుగుతోంది. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలి. అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.అలాగే వంట సిబ్బందికి బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసి సిద్ధం చేయాలని, వంట గది పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టోర్ రూమ్, కూరగాయల నిల్వ గదులను పరిశీలించి అవి కూడా చక్కగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు ఉండాలి, సమయాన్ని వృథా చేయకుండా విద్యపై దృష్టి పెట్టాలి. కష్టాలు వచ్చినా చదువును పక్కన పెట్టకండి, విద్యార్థులు విషయాన్ని అర్థం చేసుకుంటూ విద్య నేర్చుకుంటేనే మీరు భవిష్యత్తులో విజయవంతం అవుతారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సబ్జెక్టు ఉపాధ్యాయులు బోధన పద్ధతులు అవలంబించాలి. విద్యార్థుల అభ్యాస స్థాయిని అర్థం చేసుకొని ఉపాధ్యాయులు బోధించాలని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే సూచించారు. వారి వెంట మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, షాన్ వాజ్ ఖాన్, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, జముల శ్రీకాంత్, రాహుల్,అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని యాదమ్మ, స్థానిక తహసిల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వీరభద్రం, హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# ప్రపంచ దేశాలలో లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా సామాజిక సేవలు




**కల్వకుర్తి, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)** ప్రపంచంలోని 210 దేశాలలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి కల్వకుర్తి పట్టణంలోని కేబిన్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ కల్వకుర్తి 2025 26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధ్యక్షునిగా శ్రీధర్, కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డిల తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సామాజిక సేవలు అందిస్తూ ఉన్నామన్నారు. ప్రధానంగా వైద్య శిబిరాలు, కంటి శిబిరాలతో పాటు, విపత్తులు సంభవించే సమయంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకునే కార్యక్రమాలకు లయన్స్ చేయూత అందిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల సామాజిక సేవలు లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా అందిస్తున్నట్లు గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ చెన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ లైన్స్ సభ్యులు టీం వర్క్ ద్వారా సామాజిక సేవలు నిర్వహించడంతోపాటు క్లబ్ అభ్యున్నతికి బాటలు వేయాలన్నారు. ప్రధానంగా వైద్య సేవలు అందే కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు లయన్ జూలూరు రమేష్ బాబు, జూలూరు రఘు లు మాట్లాడుతూ సామాజిక సేవలలో ఆమనగల్ క్లబ్ కు దీటుగా కల్వకుర్తి క్లబ్ ఆధ్వర్యంలో సేవలు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, జోన్ చైర్మన్ లింగయ్య, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మచర్ల రమేష్ గత సంవత్సరం నిర్వహించిన సామాజిక సేవలను వివరించారు.150 కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. ప్రోగ్రాం చైర్మన్ శివా జగదీశ్వర్, కో చైర్మన్ జూలూరు సత్యంతో పాటు క్లబ్ సభ్యులు ప్రముఖులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ తనగల గ్రామ పాస్టర్ కి మ్యారేజ్ లైసెన్ అందజేత



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 23:** మ్యారేజ్ లైసెన్ కొరకు పి. సతీష్ పాస్టర్ అప్లై చేసుకోగా అడిషనల్ కలెక్టర్ లైసెన్స్ సర్టిఫికెట్ అందజేత.జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం తనగల గ్రామంలో పాస్టర్ గా పని రెవరెండ్ పి.సతీష్ కుమార్ కి గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా మ్యారేజ్ లైసెన్ సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తనగల ఆర్డీఎస్ మాజీ చైర్మన్ జి.సీతారాంరెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ మరియు తనగల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మద్దూర్ లో జిల్లా స్థాయి అండర్ 17 ఎస్జీఎఫ్ కబడ్డీ పోటీలు






**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్23:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నేడు పాఠశాల హెచ్ఎం సవిత అధ్యక్షతన 69వ స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి అండర్ 17 బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ విజయవంతంగా ప్రారంభించినట్లు ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్కూల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి హాజరై జిల్లా స్థాయి టోర్నమెంట్ మద్దూరు లో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నారాయణపేట జిల్లా విద్యార్థులు తెలంగాణలో ఛాంపియన్స్ గా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు.ఈ టోర్నమెంటులో జిల్లాలోని 12 మండలాలు పాల్గొనగా బాలికలలో దామరగిద్ద మొదటి బహుమతి, కృష్ణ రెండో బహుమతి, బాలుర విభాగంలో ధన్వాడ ప్రథమ బహుమతి, దామరగిద్ద ద్వితీయ బహుమతి సాధించారు. బాలుర విభాగంలో ధన్వాడ ప్రథమ బహుమతి, దామరగిద్ద ద్వితీయ బహుమతి సాధించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నర్సింహులు, బాలరాజ్, అనంతసేన, రామకృష్ణ, సాయినాథ్, రవికుమార్, విష్ణువర్ధన్, నర్సింలు, బసంత్ రెడ్డి రాజేశ్వరి, కృష్ణవేణి, మీనా కుమారి, రేణుక, బీరప్ప, రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు రఘు సూర్య ప్రకాష్ మొదలగువారు పాల్గొన్నారు.